Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 31 శుక్రవారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 128 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## జాతిపితకు రాష్ట్రపతి ప్రధాని నివాళి

### రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):

జాతిపిత, స్వాతంత్య్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.





## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



## బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టు అక్రమం

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు మా ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా? అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజావసరాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

## అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):



జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ


విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

### హిమాచల్ సీఎంతో భట్టి విక్రమార్క భేటీ

2 లో



మొదటి పేజీ తరువాయి

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

మొదటి పేజీ తరువాయి

# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

## హిమాచల్ సీఎంతో భట్టి విక్రమార్క భేటీ

**న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):**

రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం గూడెంలో గురువారము ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మేట రాజు 50 కేజీల బియ్యము, గల్ఫ్ ప్రవాసి అవార్డు గ్రహీత జనగామ శ్రీనివాసు, పర్స తిరుపతి 25 కేజీల బియ్యం, బాధితురాలు తాటిపల్లి లలితకు అందజేశారు. నాయకులు సాకలి రమేష్, కొమ్ము బాలయ్య, పెద్దిగారి శ్రీనివాస్, విలేఖరి చుంచు బాబు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు, పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.



# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

## మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు

**నిజామాబాద్,జనవరి30 ( తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్ధిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# పిజి మెడికల్ సీట్ల కోటాపై సుప్రీం తీర్పు శరాఘాతం

## కేంద్రంపై బిజెపి ఎంపిలు ఒత్తిడి తేవాలి: హరీష్

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

పీజీ మెడికల్ సీట్లలో 50శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు వల్ల స్థానిక విద్యార్థులు వైద్య విద్య చదివే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలని విజ్ఞప్తి చేశారు. 2025 నాటికి తెలంగాణలో ఉన్న 2,924 పీజీ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ ప్రకారం 1,462 సీట్లు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు వచ్చేవని, తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ 1,462 సీట్లు కూడా ఆల్ ఇండియా కోటాలోకి వెళ్లిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఉంటూ మెడికల్ పీజీ చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది శరాఘాతంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఏపీ విద్యార్థులు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోబోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, పీజీలో ఇన్ సర్వీస్ కోటా అనేది ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచ్‌కు వెళ్లాలని, తీర్పుపై స్టే తీసుకురావాలని భారాస పక్షాన డిమాండ్ చేశారు.

# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.ఐజీటీజీ ంణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు:

# గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడవు పొడగించాల బహుజన టీచర్స్ ఫెడరేషన్

**తెలంగాణ వీణ న్యూస్ జనవరి 30 బజార్ హత్నూర్**

బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును పెంచాలని అదే విధంగా విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు త్వరగా మంజూరు చెయ్యాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ కోరరు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అదనపు పాలనాధికారి శ్యామల దేవి ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతు 5 వ తరగతి గురుకుల ప్రవేశ అర్హత పరీక్షల కోసం చాలామంది విద్యార్థులు సిద్ధంగా వున్నారు. ఈ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసే సమయానికి ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రం కావాలి. అందుకు చాలామంది విద్యార్థులు ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రం నిమిత్తం మీసేవ కేంద్రాలద్వారా అప్లై చేసుకున్నారు. కానీ కుల ధ్రువీకరణ పత్రం అందాక పోవడం తో చాలా మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ అర్హత పరీక్షలకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారు. కావునా ఈ విషయం గమనించి కుల ధ్రువీకరణ పత్రం త్వరగా అందేటట్లు మరియు గురుకుల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు గడువును కూడా పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరరు..



# ఆప్ పాలనలో మురికి కూపంగా యమున

## ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ఎదురుదాడి

**న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):**

వచ్చే నెల 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకే ఆప్ అధినేత కేజీవ్రాల్ యమునా నదిలో భాజపా విషం కలిపిందని ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఈ మేరకు ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఆప్ పాలనలో యమునా నది కలుషితమైపోయిందని.. ఢిల్లీ ప్రజలతో మురికి నీటిని తాగిస్తోందని విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓడిపోతామని కేజీవ్రాల్ గ్రహించారని.. అందుకే చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఢిల్లీలో ఆప్ పాలనను తరిమికొట్టేందుకు ఫిబ్రవరి 5 అనేది ఒక అవకాశమని పేర్కొన్న ఆయన.. ఆ రోజు భాజపాకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. భాజపా అధికారంలోకి వస్తే ఢిల్లీని నంబర్ వన్ రాజధానిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మరోవైపు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేసే ఏకైక పార్టీ భాజపా మాత్రమేనన్నారు. ఢిల్లీలో ఈసారి భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

## సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం

**లక్నో,జనవరి30( తెలంగాణ వీణ):**

ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

# జిహెచ్ఎంసిలో కాంగ్రెస జెండా ఎగురేస్తాం

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్దిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.

# పాఠశాలలో పోలీస్ అక్క కార్యక్రమం

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము బంధనకల్ జడ్పి ఉన్నత పాఠశాలలో గురువారము ఎస్సై సిహెచ్ గణేష్, స్వపూర్వ మహిళా కానిస్టేబుల్ తో కలిసి, పోలీసు అక్క కార్యక్రమంలో భాగంగా షీ టీం, వేధింపులు, పోక్సో కేసులు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 30 :**

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాము రవి అన్నారు. ఉమ్మడి శామీర్ పేట్ మండలం లోని మాజీద్ పూర్, తుర్కపల్లి, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు శుక్రవారం పూల మాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు తుంకి మల్లేష్ , %ూవీజ% డైరెక్టర్ తుంకి భిక్షపతి,మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, ఉపసర్పంచ్ వెంకట నర్సింహారెడ్డి, నర్సింలు, భూపాలరెడ్డి, మండల %దీజ% సెల్ అధ్యక్షుడు అబ్బగౌని భాస్కర్ గౌడ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకర్ రెడ్డి , గిర్మపురం నర్సింగరావు, అబ్బ గౌని జగదీశ్వర్ గౌడ్ , తుంకి లక్ష్మయ్య, తుంకి బాబు , రామిడి శశిధర్ రెడ్డి ,తుంకి లక్ష్మయ్య కుడుముల వెంకటేష్ ,ఎండి సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు



## మహాత్ముడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

**తెలంగాణ వీణ/నాచారం:**

ప్రతి ఒక్కరూ మహాత్ముడి బాటలో నడవాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ వర్ధంతిని నాచారం లో ఎస్ ఎస్ ఎస్ యువసేన మరియు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజి సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ ప్రెసిడెంట్ బండారం శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి, మామిడాల రాజా రెడ్డి, హెచ్ ఆర్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నేతలు నూతలకంటి రాజు, రాకేష్, గడ్డ క్రాంతి కిషోర్, అబ్రహం, జావీద్, లీలావతి ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, రమాకాంత్ లోకే, మహేష్, ఆలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.




## స్పీకర్ ఓంబిర్లాకు వక్ఫ్ సవరణ నివేదిక సమర్పణ

**న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):**

వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ వక్ఫ్ సవరణలపై తుది నివేదికను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు గురువారం సమర్పించింది. ప్యానెల్ ఛైర్‌పర్సన్ జగదాంబికా పాల్ పార్లమెంట్ కార్యాలయంలో బిర్లాను కలుసుకుని ఈ నివేదికను అందజేశారు. బుధవారం నాడు ఈ సవరణ బిల్లుపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. 1511 మెజార్టీ ఓటుపై కమిటీ ఈ ముసాయిదా బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుకు బీజేపీ సభ్యులు మద్దతు తెలిపారు. గత ఏడాది ఆగస్టులో ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టగా, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం పేర్కొంది. మరోవైపు ముస్లింలకు రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని , వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్షసభ్యులు ఆరోపించారు.




# ఆర్గానిక్ పంటలతో సంపూర్ణ ఆరోగ్యం





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 30 :**

ఆర్గానిక్ పద్ధతిలో పండించిన ప్రొడక్ట్ నే సంపంగి నాచురల్ ద్వారా అమ్మకాలు చేయడం జరుగుతుందని సంపంగి గ్రూప్ ఆఫ్ చైర్మన్ డా.రమేష్ సంపంగి అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మందాయిపల్లిలో సంపంగి నాచురల్ స్టోర్ ను సంపంగి గ్రూప్ ఆఫ్ చైర్మన్ డా.రమేష్ సంపంగి ప్రారంభించారు. మా వద్ద 100 శాతం ఆర్గానిక్ పద్ధతిలో అందించిన పంటను రీటైల్ మార్కెట్ ద్వారా మార్కెట్ లోకి రావడం జరుగుతుందని తెలిపారు. సంపంగి నాచురల్ డాట్ కాం ద్వారా ఆన్ లైన్ లో కూడా విక్రయించడం జరుగుతుంది. సంపంగి నాచురల్ ద టెస్ట్ ఆఫ్ భారత్ అనే కాన్సెప్ట్ తో ముందుకువస్తున్నమని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ ఆర్గానిక్ పద్ధతి ద్వారా పండించిన పంటలను అందించాలని సూచించారు. మా వద్ద వెజిటేబుల్స్, రైస్, పండ్లు, తేనె, నూనె, సబ్బులు అన్నిరకాల ఫుడ్ ప్రొడక్ట్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 1600 ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో సంపంగి బయో ఫోమ్స్ పండించే పంటలను సంపంగి నాచురల్ అనే రీటైల్ మార్కెట్ లోకి తీసుకువస్తున్నాం అన్నారు. సంపంగి ని రియల్ ఎస్టేట్, ఇన్ఫ్రాస్టక్చర్, బయో ఫమింగ్ లో అధరించినట్లు సంపంగి నాచురల్ ను కూడా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్ సంపంగి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నరేందర్, శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రావిచారి, సంతోష్, మనోజ్, సిబంది తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై దాడులకు వ్యతిరేకంగా పోరాడుతాం

## - ఎన్సిసి జాతీయ అధ్యక్షులు శ్యామా పాల్.





**తెలంగాణ వీణ/తార్నాక:**

ఇటీవల కాలంలో చర్చీలు, క్రైస్తవులపై, సువార్తీకులు, పాస్టర్లపై మతోన్మాదుల దాడులు పెరిగిపోతున్నాయని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్ సిసి) జాతీయ అధ్యక్షులు రెవరెండ్ బిషప్ శ్యామ్పాల్, స్టీవెన్ చిట్టిబాబు, తెలంగాణ రాష్ట్ర నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్సిసి) అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి బక్క ఏలియా. ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను, పోలీసు డిపార్టుమెంట్ను ఉపయోగించుకుని తమ లీగల్ సెల్ ద్వారా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం తార్నాకలోని మర్రి కృష్ణాహాల్లో ఎన్సిసి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ప్రత్యేక ఆహ్వానీతులు సిఆర్ఐఐ జాతీయ అధ్యక్షుడు రిటైర్డు డిజిపి బాబురావు. దక్షిణ భారత జెఏసి చైర్మెన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్. ఎన్సిసి నాయకులు మాట్లాడుతూ ఒక చేతిలో బైబిల్, మరో చేతిలో భారత రాజ్యాంగం ఉండాలనీ క్రైస్తవులకు పిలుపునిచ్చారు. ఎన్సిసి క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి ఎన్సిసి కృషి చేస్తుందన్నారు. మిషనరీ ఆస్తుల పరిరక్షణకు పాటుపడతామన్నారు. ఇప్పటికే దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎన్సిసి పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్సిసి రాష్ట్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఓ టోల్ ఫ్రీ నెంబర్ను సైతం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రైస్తవులకు ఏలాంటి సమస్యలు వచ్చినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేస్తే ఎన్సిసి లీగల్ టీం అందుబాటులోకి వచ్చి అండగా నిలుస్తుందన్నారు. మాట్లాడుతూ ఎన్ సిసిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో



విస్తరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ట్రైబల్ డిపార్టుమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, లీగల్ సెల్ ప్రతినిధి ఉపేందర్, రీజినల్ కోఆర్డినేటర్ పొలెపాక డానియేల్, సెక్రటరీ బొల్లం సునీల్, సహాయ కార్యదర్శి రెవరెండ్ సుదర్శన్ పాస్టర్, విజయ్, అనీల్, తెలంగాణ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. కల్చరల్ విభాగం అధ్యక్షులు గొంగళ్ల సునీల్ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మజీద్ పూర్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి( బిఎన్ఆర్)

**తెలంగాణ వీణ , మేడ్చల్ జిల్లా 30:**

కాంగ్రెస్ పార్టీది గాంధీ పాలన కాదని ప్రజలు, రైతులపై గాడ్సే దాడిగా ఉందని, రైతులకు రుణ విముక్తి చేస్తానని చెప్పిన రేవంత్ నేడు రైతాంగాన్ని బందీలుగా చేస్తున్నాడని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి అన్నారు. చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాబట్టి నేటికి ఒక్కటంటే ఒక్క హామిని పూర్తి స్థాయిలో అందించలేకపోయింది. 203 మందికి రూ.42 లక్షల రూపాయలు ఖాతాల్లో పడక రోడ్డుకు ఎక్కాల్సిన పరిస్థితి రైతులదని ఆవేవన వ్యక్తం చేశారు. 420 హామిలతో కాంగ్రెస్ జూటా మాటలతో సరిపెడుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేచ్చకుంటే ప్రధాన ప్రతిపక్ష పార్టీ తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి(బీఎన్ ఆర్), బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు సతీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, మాజీ ఎంపీపీ ఎల్లూభాయిబాబు, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, మాజీ సర్పంచ్లు జాము రవి, కుమార్ యాదవ్, హరిమోహన్రెడ్డి, భాస్కర్, ఇస్తారి, బాల్ రాజ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, గౌస్పషా, మాజీ ఉపసర్పంచ్లు భాస్కరెడ్డి, కుమార్, మాజీ డైరెక్టర్లు ఆంజయలక్ష్మీ, మాధవి, రమేశ్, హనుమాన్స్, శ్రీకాంత్ గౌడ్, నవీన్, సదాశివరెడ్డి, అంజిరెడ్డి, సుధాకర్, బిక్షపతిగౌడ్, బద్రీ, నర్సింలు, ఇరిమేశ్, టింకు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 420 హామీలపై బిఆర్ఎస్ నాయకుల నిరసన

**తెలంగాణ వీణ, మహబూబాబాద్ జిల్లా:**

అధికారంలోకి వచ్చి 420రోజులైనా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసనల్లో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా కాంగ్రెస్ పాలకులకు హామీలను అమలు చేసే బుద్ధి ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. మార్కెట్ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్,మాజీ ఎంపీపీ బాలు నాయక్ మాట్లాడుతూ.. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని.. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు.తులం బంగారం,నాలుగు వేల పెన్షన్, 2లక్షల ఉద్యోగాలు,రైతు భరోసా రూ.15 వేలు వంటి అనేక హామీలను విస్మరించిందని మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పోటు జనార్ధన్,శరత్,సొసైటీ చైర్మన్ బిక్షంరెడ్డి,కో ఆప్షన్లు మారబోయిన రామద్రం,మియా,న్యాయవాది రమేష్, యశోదర్ జైన్,బంధం రవి,తుమ్మ వెంకటరెడ్డి,గౌస్,శ్రీను,రహీం,సూర మధు తదితరులు ఉన్నారు.





## వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమంపై ఇందిరానగర్ లో ప్రచారం

**తెలంగాణ వీణ/తార్నాక:**


వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ మాదిగ సంఘాల నేతలు బస్తీల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం ఇందిరానగర్ మాదిగ బస్తీలో ఎమ్మార్పిఎస్, మాదిగ సంఘాల నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చినప్పటికి ప్రభుత్వాలు ఎందుకు వర్గీకరణను అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, నాగరాజు, రాజలింగం, గిరి, మల్లేష్, జంగం యాదగిరి, కుమార్ షాను, చంద్రబాబునగర్ బస్తీ నాయకులు మల్లారపు ప్రభాకర్, ఎం. గీతాదయాకర్రావు, గాయత్రి, మణేమ్మ తదితరులున్నారు.



## మహాత్ముడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

**తెలంగాణ వీణ/తార్నాక:**

ప్రతి ఒక్కరూ మహాత్ముడి బాటలో నడవాలని తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్ మాజీ పిలుపునిచ్చారు. గాంధీ వర్ధంతిని ఎం కె నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్ముడి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.లాజరస్, లింగయ్య,కే నరసింహ ,జి వెంకటేష్, వీ రవి,వెంకటేష్ పాల్గొన్నారు.




## తార్నాక లో కస్తూరి బాయి సంస్కరణ సభ

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

కస్తూరి బాయి సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తార్నాకలో వివిధ సేవా కార్యక్రమాలను బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, సంఘ సేవకులు ఆకుల నాగభూషణం ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకులు నాగభూషణం ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కస్తూరిబాయి పేరుతో తాము ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆమెను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల మాధవి,( మాయ) బండారి మహేష్, కరుణాకర్,లింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, చిచ్చా యాదగిరి, భాస్కర్ గౌడ్, జవాజు రాజనర్సింహ, జుబేర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 24 కిలోల గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి కూకట్‌పల్లికి తరలిస్తుండగా వీటిని పట్టుకున్నామని, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోర్ సాహాను అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాస్టళ్లు ఎక్కువగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతం లోని ఓ టీ స్టాల్‌లో ఈ ముఠా గంజాయి చా÷-లకెట్లు విక్రయిస్తు?న్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ. 2లక్షల వరకు ఉంటుందని అంచనా.

## రాష్ట్రంలో వర్గీకరణ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించే విధంగా గడ్డం వివేక్, మందకృష్ణ మాదిగ ప్రయత్నిస్తున్నారు: డాక్టర్ పిడమర్తి రవి

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించే విధంగా గడ్డం వివేక్, మందకృష్ణ మాదిగ ప్రయత్నిస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈ ఉద్యమాన్ని మరో నాగ కుకీ కొట్లాటగా మారనుందని అయన పేర్కొన్నారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థి యువగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడారు. వర్గీకరణ చేయడం మందకృష్ణ మాదిగకు ఇష్టం లేదన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గడ్డం వివేక్ మందకృష్ణ మాదిగ స్వార్థ ఉద్యమాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో నాగ ,కుకి గొడవ వలె మరో వర్గ భేదాలు వచ్చి రాష్ట్రం అగ్నిగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. గడ్డం వివేక్ మందకృష్ణ మాదిగ రెచ్చగొట్టే ప్రసంగాల వల్ల తెలంగాణ రాష్ట్రంలోని మాల మాదిగలు శాంతియుతంగా ఉంటారని ఎలాంటి విభేదాలకు వెళ్లకుండా ఉన్నారని అన్నారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా మాదిగలను అణచివేసిన



బిజెపి ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును కృష్ణ మాదిగ వెంటనే తిరస్కరించాలని అన్నారు. లక్ష డప్పులు కార్యక్రమం పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించాలని పబ్లిక్కు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో ఈ కార్యక్రమం పెట్టడం వల్ల జరగరానిది జరిగితే దానికి నైతిక బాధ్యత కృష్ణ మాదిగ వహించాలని అన్నారు. వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో జరుగుద్దని గడ్డం వివేక్, ఇప్పుడు జరుగుద్దని కృష్ణ మాదిగ ఉన్నారని అన్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని ఉన్నారు. ఫిబ్రవరి2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో మాదిగ విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి యువగర్జన బహిరంగ సభకు వేలాదిగా మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లేశం, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తిరుపతి, తెలంగాణ దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, డాక్టర్ నంద్రు నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మారపాక సాయిలు, తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రింగు రాంబాబు, మాదిగ జేఏసీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుల జోగు గణేష్,శివ, దేవరకొండ నరేష్, కొమ్ము ప్రవీణ్, మీసాల మహేష్, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కాదాసీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా

## మేయర్ పోడియంపైకి ప్లకార్డులను విసిరేసిన కార్పొరేటర్లు

### మేయర్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు

### తోసేసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడిక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు.



మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పేరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

## అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

### ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్

### నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్

### ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం

### 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

**వాషింగ్టన్,జనవరి30( తెలంగాణ వీణ):**

అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విఛిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది.అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాన్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# తొక్కిసలాట ఘటనతో ప్రభుత్వం అప్రమత్తం

## కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం - మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు

ప్రయాగరాజ్,జనవరి30 ( తెలంగాణ వీణ):

ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు. అంటే భక్తులు ప్రదేశంలో అడుగు పెట్టే ముందు తమ వాహనాలను ఆయా ప్రాంతాలలో మాత్రమే పార్క్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వీలైనంత వరకు అందరికీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ జామ్, రద్దీని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. ఈసారి మహా కుంభమేళాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించారు. ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు ఆ ప్రాంతంలో ప్రవేశించకుండా ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో భక్తులు ఆన్‌లైన్‌లో ముందుగా తమ వాహనాన్ని నమోదు చేసుకుని మాత్రమే పర్యటనకు రావాల్సి ఉంటుంది. ఈ చర్యకు అనుగుణంగా, వాహనాల సంఖ్యను కూడా నియంత్రించేందుకు ఇది సహాయపడుతుంది. భక్తుల రవాణా సరళతను పెంచేందుకు, ప్రయాగ్ రాజ్ నగరంలో వన్ వే రూట్ వ్యవస్థ అమలు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమైన ప్రాంతాలకు, ఘాట్ల దగ్గరకు వెళ్లే దారులను ఒకవైపుగా మార్చి, మరో వైపు నుంచి రాకపోకలను పూర్తిగా వేరే రూట్లతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా భక్తుల రవాణా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా ఉండాలని ప్రభుత్వం ఆశిస్తోంది. మహా కుంభమేళాలో ఇతర సంవత్సరాల్లో వీఐపీ పాస్‌లు ఇచ్చి, ముఖ్య అతిథులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుండగా, ఈసారి యూపీ ప్రభుత్వం ఒక సంచలనం నిర్ణయం తీసుకుంది. 'వీఐపీ పాస్‌లు' ఇకపై ఇవ్వడం లేదని ప్రకటించారు. ఈ విధానం ద్వారా వీఐపీలు, సర్వసాధారణ భక్తులకు సమానమైన అవకాశం కల్పించబడుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రజల మధ్య అసమానతలు తగ్గిపోతాయని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాక ఇందులో వీఐపీ పాస్‌ల ద్వారా ఏర్పడే అనవసరమైన రద్దీని కూడా తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతీ సంవత్సరం కోట్లాది మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటూ తమ ఆధ్యాత్మిక మొక్కులను తీర్చుకుంటారు.

# విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

## గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం

## 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు



వాషింగ్టన్,జనవరి30( తెలంగాణ వీణ):

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈసందర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు చాలాకాలం అమెరికాలోనే ఉండిపోయారని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సికా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం-1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు. 'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కో దానికి చెందిన 2,000 మందికి పైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సికా ఎం.వాఘన్ పేర్కొన్నారు. ఇక హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ' రీసెర్చి, నాన్ ప్రాఫిట్ సహ వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలని ఆమె సూచించారు. అమెరికాలో ఉద్యోగులకు కొదవ లేదని జెస్సికా పేర్కొన్నారు. ఒక్క స్టెమ్ డిగ్రీలు పూర్తి చేసి.. ఆయా రంగల్లో పనిచేయకుండా.. లేదా ఉద్యోగాలకు దూరంగా ఉన్నవారి సంఖ్యే 20 లక్షలు ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు వీరందరి చిట్టా రాబడుతున్నారు.

# గద్దర్ విమర్శిస్తే సహించేది లేదు : ఉద్యమకారుల జేఏసీ

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేద్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

# ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూపై 104 కేసులు

## గెజిట్ విడుదల చేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):

ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై భారత్‌లో 104 కేసులు నమోదయ్యాయి. 'పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాల్లో ఎస్ఎఫ్‌జెపై 96 కేసులు ఉన్నాయి. మిగతా ఎనిమిది కేసుల్ని జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోందని కేంద్ర ప్రభుత్వం తన గెటిజ్‌లో పేర్కొంది. ఎస్ఎఫ్‌జెపై ఉన్న ఐదేళ్లపాటు నిషేధాన్ని పొడిగించినట్లు దిల్లీ హైకోర్టుకు చెందిన ట్రైబ్యునల్ ధ్రువీకరించింది. ఈ విషయాన్ని కేంద్రం పేర్కొంది. ప్రభుత్వంలో అగ్రస్థానాల్లో ఉన్న వ్యక్తులను ఉద్దేశించి ఆ గ్రూప్ చేసిన బెదిరింపులు, ఇతర విధ్వంసకర కార్యకలాపాలను ప్రస్తావించింది .ఇదిలాఉంటే.. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం సందర్భంగా ప్రముఖులతో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పన్నూ ప్రత్యక్షమవడం ఆందోళనలకు కారణమైంది. ఈ పరిణామంపై స్పందించిన భారత్.. తమ దేశ భద్రతకు సంబంధించిన అంశాలను అమెరికా వద్ద లేవనెత్తుతూనే ఉంటామని స్పష్టం చేసింది. 'భారత వ్యతిరేక కార్యకలాపాలు ఎప్పుడు జరిగినా అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. మా దేశ భద్రతపై ప్రభావం చూపే, భారత్ వ్యతిరేక ఎజెండాలపై ఆందోళనలను అక్కడి ప్రభుత్వం వద్ద లేవనెత్తడాన్ని కొనసాగిస్తాం' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.ట్రంప్ ప్రమాణం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆహ్వానం లేకున్నా పన్నూ హాజరయ్యాడని పలు మీడియా కథనాలు వెల్లడించాయి.

# ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

## ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం

## ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):

చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

# వేములవాడలో లారీ బీభత్సం

వేములవాడ,జనవరి30( తెలంగాణ వీణ):

వేములవాడలో లారీ బీభత్సం సృష్టించింది. గురువారం ఉదయం పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులోని మహాలక్ష్మి వీధిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. అక్కడితో ఆగని లారీ.. మూలవాగు వంతెనపై డివైడర్లను ఢీకొట్టి.. తిప్పాపూర్‌లోని కదిరే రాజమల్లయ్య దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రాజ మల్లయ్య బైక్ కన్సల్టెన్సీలోని ఐదు వాహనాలు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి చెందిన అజ్మీరా కల్యాణ్ నాయక్(29) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి 7 వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కల్యాణ్ నాయక్‌ను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం గర్జనపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుష్మ, కుమార్తె అభియుక్త, కుమారుడు అభిషేక్ ఉన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ బెదిరింపులు కావడం కలకలం రేపింది. ఓ ఆగంతకుడు సైబరాబాద్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా, ఈ బాంబు బెదిరింపు కాల్ ఫేక్ అని తేలింది. కామారెడ్డికి చెందిన ఓ వ్యక్తి ఈ కాల్ చేసినట్టు గుర్తించారు. అయితే, నిందితుడికి మతిస్థిమితం లేదని అధికారులు తెలిపారు.

# గాంధీకి గవర్నర్, సీఎం ఘన నివాళి

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

గాంధీ వర్థంతి సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్రెడ్డి నివాళులర్పించారు. లంగర్ హౌస్లోని బాపూఘాట్ వద్ద వారు అంజలి ఘటించారు. దేశం, స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన సేవలను వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులకు తప్పిన ప్రమాదం

హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):

ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపేందుకు వచ్చిన వారికి దారిలో ఊహించని ప్రమాదం ఎదురైంది. విశాఖ షీలానగర్‌లో మంత్రులు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో మూడు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. ఎనిమిది వాహనాల కాన్వాయ్‌లో మూడు కార్లు ఢీ కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. మాజీ ఎంపీ జీవీఎల్ కారు ధ్వంసమైంది. అయితే ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జీవీఎల్ కారును పక్కకు తీశారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రులు వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసింది.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

రాజన్న సిరిసిల్ల,జనవరి30( తెలంగాణ వీణ):

రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి చెందిన అజ్మీరా కల్యాణ్ నాయక్(29) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి 7వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కల్యాణ్ నాయక్‌ను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం గర్జనపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుష్మ, కుమార్తె అభియుక్త, కుమారుడు అభిషేక్ ఉన్నారు.

# రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

## విచారణ వాయిదా

న్యూఢిల్లీ,జనవరి30( తెలంగాణ వీణ):

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు విచారణ గురువారం వాయిదా పడింది. ఆయన తరపు న్యాయవాది అస్వస్థతకు గురికావడంతో ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 11కి వాయిదా వేస్తున్నట్లు ప్రత్యేక న్యాయమూర్తి శుభమ్‌వర్మ పేర్కొన్నారు. 2018 కర్ణాటక ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ కించపరిచే వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బిజెపి నేత పరువు నష్టం కేసు దాఖలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతరకరమని, తనకు వ్యక్తిగతంగా హాని కలిగించాయని పేర్కొన్నారు. రాహుల్ కోర్టుకు హాజరుకాకపోవడంతో, 2023 డిసెంబర్‌లో ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. 2024 ఫిబ్రవరిలో రాహుల్ కోర్టులో లొంగిపోయారు. అదే ఏడాది జులై 26న కోర్టు ఆయన స్టేట్ మెంట్‌ను రికార్డు చేసింది. రూ.25,000 చొప్పున ఇద్దరి పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది.

# అడవిలో 5 కిలోమీటర్లు నడిచిన కలెక్టర్

## అడవులను ఏ విధంగా రక్షించుకోవాలి అనే దానిపై అవగాహన చర్యలు

## పులిగుండాలను ఏకో టూరిజం ప్రాంతం ప్రారంభించేందుకు చర్యలు

**భద్రాచలం,జనవరి30( తెలంగాణ వీణ):**

అడవులను రక్షించుకోవాలి..నేచురల్ అందాలను ఆస్వాదిస్తూ..సహజమైన ప్రకృతి గాలిని పీల్చుకుంటూ ఆహ్లాదంగా గడపాలని జిల్లా కలెక్టరు అడవిలో తిరిగాడు. అటవీ ప్రాంతంలో సందర్శకులకు ఎలాంటి వసతులు ఉండాలి, అడవులను ఏవిధంగా సంరక్షించుకోవాలి, (ఎకో) ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చేసి ఖమ్మం జిల్లా కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెనుబల్లి మండల పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పులి గుండాల ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవి మార్గం గుండా కాలినడకన గుట్టల పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫారెస్ట్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగం తో ఆహ్లాదకరంగా ఉన్న అటవీ ని చూసి టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి చూపారు. అడవులను సంరక్షిస్తూ, ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువుల నుండి జాలువారే నీళ్లతో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆరోగ్యమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహార్లం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సందర్శించి ఆనందంగా గడిపేలా చర్యలు చేపడతామని, చెరువులో సంచరించే పక్షులు, పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తూ త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్‌రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

GS9TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024

# విమాన ప్రమాదంపై ట్రంప్ దిగ్భ్రాంతి

## నివారించదగ్గ ప్రమాదమనిం

## వెల్లడి-ఎటిసి

## సిబ్బంది తీరుపై అసహనం

**వాషింగ్టన్,జనవరి30( తెలంగాణ వీణ):**


వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఢీకొని ఆ రెండూ నదిలో కూలిపోయిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'విమానాశ్రయానికి వెళ్లే దారిలో విమానం సరైన దిశలో ఉంది. కానీ హెలికాప్టర్ చాలాసేపు నేరుగా విమానం వైపు వెళ్లింది. ఆకాశం నిర్మలంగా ఉంది. విమానం లైట్లన్నీ వెలుగుతున్నాయి. కానీ హెలికాప్టర్ కిందికో, మీదికో, పక్కకో ఎందుకు వెళ్లలేదు. విమానాన్ని చూశారా అని అడిగే బదులు ఏం చేయాలో కంట్రోల్ రూమ్‌లోని సిబ్బంది ఎందుకు చెప్పలేదు. ఇది పూర్తిగా నివారించదగ్గ ప్రమాదం. ఇలా జరగడం ఏమాత్రం సరిగా లేదు' అని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇవ్వగా.. సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. ఆ సమయంలో రెండింటిలో కలిపి 67 మంది ఉన్నారు. ఇప్పటివరకు నది నుంచి 18 మృతదేహాలను వెలికితీశారు.

# 27 ఎకరాల్లో రూ. 2వేల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి

## 30 డిపార్టుమెంట్‌లు, 2వేల పడకలు

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. 30 డిపార్ట్‌మెంట్‌లు, 2వేల పడకలు, ఫిజియోథెరపీ, డెంటల్, కాలేజ్‌లు, హాస్టల్ వసతితో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. అడ్డంకులు దాటుకొని శంకుస్థాపనకు సిద్ధం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి..స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మనం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.



# రేవంత్‌రెడ్డి అధికారం కోసమే బూటకమే హామీలు : గొంగిడి సునీత

**హైదరాబాద్,జనవరి30( తెలంగాణ వీణ):**

సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు బూటకపు హామీలు ఇచ్చాడని, తెలంగాణలో 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తీవ్ర విమర్శలు చేశారు. దొంగ గాంధీలు తెలంగాణకు వచ్చి తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 420 రోజులు నిండాయి. హామీలు అమలు చేయలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించాం. గాంధీ విలువలు కేసీఆర్ పాటిస్తే కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కేసీఆర్‌పై అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్‌ను మించిపోయారు అని గొంగిడి సునీత మండిపడ్డారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్ నగర్‌లో నిరుద్యోగులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కనీసం అందులో పావలా వంతు కూడా ఇప్పించలేక పోయారు. కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగాలు ఇచ్చినా కాంగ్రెస్ నేతలు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రచారం చేశారు. గురుకులాల్లో పిల్లలు వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు. విద్యార్థుల తల్లిదండ్రుల గుండె కోతపై ప్రభుత్వం స్పందించడం లేదు. యూరియాకు కూడా రైతులు చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించి హామీలు అమలు చేసేలా చూడాలని జాతి పితను వేడుకుంటున్నాం అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పేర్కొన్నారు.



# భారీ జన సందోహం నడుమ ఈదమ్మ తల్లి ఊరేగింపు

**కొల్లాపూర్,జనవరి30( తెలంగాణ వీణ):**

సురభి రాజుల సంస్థానంలో ప్రజలను ప్లేగు వ్యాధి నుండి కాపాడితే ఈదమ్మ తల్లికి గుడి నిర్మాణం చేపడతానని సురభి సంస్థానాధీశులు ముడుపు కట్టారు. దీంతో సంస్థానంలో ప్లేగు వ్యాధులు తగ్గడంతో సున్నపు గచ్చుతో అమ్మవారి విగ్రహం చేయించి ప్రతిష్టించారు. వందల సంవత్సరాల క్రితం ఈదమ్మ తల్లి కొల్లాపూర్ ప్రజలకే కాక సమీప గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్నది. గత కొన్ని దశాబ్దాలుగా ఆలయం శిథిల వ్యవస్థకు చేరడంతో పాటు అమ్మవారి విగ్రహం కండనం జరిగింది. కండనం జరిగిన విగ్రహానికి పూజలు జరగడం ఆగమ శాస్త్రానికి విరుద్ధమని కొల్లాపూర్ ప్రజలు, రైతులు ఆలయ పునర్ నిర్మాణం చేపట్టడం కోసం ఎంతో ప్రయత్నించారు. ఎంతోమంది నాయకులు చుట్టు తిరిగిన ఆలయం పునర్నిర్మాణం కోసం ఎవరు ముందుకు రాలేదు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి రావడంతో విగ్రహంతో పాటు నా సొంత నిధులతో ఆలయ పున:నిర్మాణం చేపడతానని ముందుకొచ్చి పనులు ప్రారంభించారు. మహాబలిపురంలో కృష్ణశిల రాయితో అమ్మవారి విగ్రహాన్ని తయారు చేయించారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ నెల 29న గణపతి పూజతో ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమైంది. రెండో రోజైన గురువారం నాడు వేలాది భక్త జన సందోహం మధ్యలో కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి ఆలయం నుంచి ఈదమ్మ తల్లి ఆలయం వరకు అమ్మవారి విగ్రహం ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. అమ్మవారి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా చిన్నారుల కోలాటంతో పాటు పోతురాజుల వేషాలు, డప్పు వాయిద్యాలు ప్రదర్శన అలరింపజేశాయి.



# పూణే మ్యాచ్‌కు రింకూ సింగ్ ఫిట్

## మూడో మ్యాచ్‌కు అందుబాటులో ఉండే అవకాశం

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం చాలా మంది ఆటగాళ్ల ఫిట్‌నెస్‌తో పోరాడుతోంది. జస్ప్రీత్ బుమ్రా నుంచి నితీష్ కుమార్ రెడ్డి వరకు చాలా మంది ఆటగాళ్లు వేర్వేరు గాయాల కారణంగా ఔట్ అయ్యారు. కానీ, ఇప్పుడు భారత జట్టుకు కూడా రిలీఫ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే, స్టార్ ప్లేయర్‌లలో ఒకరు ఫిట్‌గా, ఆడటానికి సిద్ధంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో నాలుగో మ్యాచ్‌లో ఆడేందుకు ఫిట్‌గా మారిన ప్లేయర్ రింకూ సింగ్. మ్యాచ్‌కు ఒకరోజు ముందు టీమిండియా అసిస్టెంట్ కోచ్ రియాన్ టెండాష్‌కేట్ అభిమానులకు ఈ శుభవార్త చెప్పడం గమనార్హం. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్ జనవరి 31న శుక్రవారం పూణెలో జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా వరుసగా 2 రోజుల పాటు ప్రాక్టీస్ చేసింది. మ్యాచ్‌కు ఒక రోజు ముందు విలేకరుల సమావేశంలో, కోచ్ ర్యాన్ మాట్లాడుతూ, రింకూ బుధవారం బ్యాటింగ్ చేసి, అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని చెప్పాడు. ఇక శుక్రవారం జరిగే సిరీస్‌లో మూడో మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. రింకు ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ ఆడాడు. అయితే, రెండో మ్యాచ్‌కు ముందు అతనికి వెన్నునొప్పి మొదలైంది. రెండవ, మూడవ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. తదుపరి మ్యాచ్‌లో రింకూపై దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా మూడో టీ20లో పరుగుల వేటలో భారత బ్యాటింగ్ తడబడిన తీరుతో రింకూ లేని లోటు కనిపించింది. ప్లేయింగ్ 11 గురించి మాట్లాడితే, రింకూ సింగ్ కోసం ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ వికెట్ కీపర్ ధృవ్ జురెల్ తప్పుకోవాల్సి వస్తుంది. రింకూ ఔట్ కావడంతో గత రెండు మ్యాచ్‌ల్లో జురెల్‌కు అవకాశం లభించినా ఎలాంటి ప్రభావం చూపలేకపోయింది. చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో 4 పరుగులు మాత్రమే చేయగా, రాజ్‌కోట్‌లో 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. అయితే, రాజ్‌కోట్‌లో, అతను 8 వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. దాని కారణంగా అతనికి ఎక్కువ సమయం లేదు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయినప్పటికీ, ఇప్పుడు అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో తన సీనియర్‌కు చోటు కల్పించాల్సి ఉంటుంది.

# ఇన్స్టాగ్రాంలో సిరాజ్ పై మళ్లీ డేటింగ్ కథనాలు

## వార్తలను పరోక్షంగా ఖండించిన సిరాజ్

భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ పై మళ్లీ డేటింగ్ కథనాలు వస్తున్నాయి. లేటెస్టుగా బిగ్ బాస్ సెలెబ్రిటీ, టీవీ యాక్ట్రెస్ మహిరా శర్మతో సిరాజ్ డేటింగ్ లో ఉన్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. తాజాగా ఇన్స్టాగ్రాంలోని మహిరా పోస్టుపై సిరాజ్ లైక్ కొట్టాడు. అది కూడా గతేడాది నవంబర్ కు చెందినది కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ లవ్ లో ఉన్నారని, ఒకరినొకరు అర్థం చేసుకుంటున్నారన్న ప్రచారం కూడా ఉంది. అయితే దీనిపై వీరిద్దరూ స్పందించలేదు. బిగ్ బాస్ ద్వారా చాలామంది అభిమానులను మహిరా సంపాదించుకుంది. ఆమె అందం, అభినయం, ఫన్ పర్సనాలిటీ, డెసిషన్ మేకింగ్ తదితర కారణాల వల్ల ఆమెకు ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. దీంతో ఆమెకు సంబంధించిన వార్త క్షణాల్లో వైరలవుతోంది. ఇక సిరాజ్ పై కూడా డేటింగ్ వదంతలు రావడం ఇది రెండోసారి.  మరోవైపు బిగ్ బాస్ లో ఉండగానే పరిచమైన పారస్ ఛాబ్రేతో మహిరా గతంలో డేటింగ్ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాజాగా వీరిద్దరూ విడిపోయినట్లు సమాచారం. సోషల్ మీడియాలో ఛాబ్రాను ఆమె అన్ ఫాలో చేసింది. మరోవైపు సిరాజ్ తో డేటింగ్ వార్తలపై మహిరా తల్లి సానియా శర్మ స్పందించింది. తన కూతురిపై లేనిపోని పుకార్లు పుట్టించవద్దని, ఆమె ఎవరితోనూ డేటింగ్ లో లేదని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఆమె తన కెరీర్ పై ఫోకస్ పెట్టిందని, అనవసర విషయాల్లోకి తనను లాగవద్దని పేర్కొంది. అయితే తాజా వ్యాఖ్యలపై సిరాజ్ స్పందించలేదు. అలాగే మహిరా కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, వీరి సన్నిహితులు మాత్రం సిరాజ్, మహిరా మధ్య రిలేషన్ షిప్ ప్రారంభమైందని చెబుతుండంపై గందరగోళం నెలకొంది. ఇక టీమిండియా వైట్ బాల్ సిరీస్ నుంచి ప్రస్తుతం సిరాజ్ విశ్రాంతి తీసుకుంటున్నాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే తను ఐపీఎల్లోనే బరిలోకి దిగుతాడు.  మరోవైపు గతవారం వర్థమాన సింగర్, జనాయ్ భోంస్లేతో డేటింగ్ చేస్తున్న వార్తలను సిరాజ్ పరోక్షంగా ఖండించాడు. సోషల్ మీడియా ద్వారా సరైన సమాధానమిచ్చాడు. జనాయ్ భోంస్లే బర్త్ డే సందర్భంగా ఆమెతో సిరాజ్ దిగిన పిక్ ఒక్కసారి వైరల్‌గా మారింది. సిరాజ్‌కు ఆమెకు మధ్య సంథింగ్ సంథింగ్ ఉన్నట్లు సోషల్ మీడియాలో కామెంట్లు చెలరేగాయి. దీంతో ఈ విషయంతో సోషల్ మీడియా ఒక్కసారిగా హీటెక్కింది. తాజాగా జనాయ్.. దీనిపై స్పందించింది. సిరాజ్ తనకు కేవలం అన్నలాంటోడని సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఇన్స్టాగ్రామ్‌లో తెలిపింది. మేరీ ప్యారా భయ్యా అంటే నా ప్రియమైన సోదరుడా అని పోస్ట్ చేసింది. తాజాగా ఈ పోస్టుపై అభిమానలు స్పందిస్తున్నారు. సిరాజ్ ప్రేమలో ఉన్నాడని అపార్థం చేసుకున్నమని, ఇద్దరు అన్నాచెల్లెల్లా..? అని ఆశ్చర్య పడుతున్నారు. ఇక సిరాజ్ కూడా అదే పోస్టుపై బహన్ అంటే చెల్లెలు అని సంబోధించాడు. దీంతో మహిరాపై డేటింగ్ పైనే సిరాజ్ క్లారిటీ ఇస్తే బాగుంటుందని అతని అభిమానులు కోరుకుంటున్నారు.



# రియల్ మాడ్రిడ్ నయా రికార్డు


## ఫుట్‌బాల్ క్లబ్‌కు రూ.10 కోట్ల వార్షిక ఆదాయం

ఫుట్?బాల్ జట్టు రియల్ మాడ్రిడ్ రికార్డు సృష్టించింది. సుమారు బిలియన్ యూరో (1.04 బిలియన్ డాలర్లు) కంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నమోదు చేసిన మొదటి సాకర్ క్లబ్?గా అవతరించింది. టాప్ 20 క్లబ్?లు తొమ్మిది శాతం ఆదాయాన్ని పెంచుకున్నాయని డెలాయిట్ ఫుట్?బాల్ మనీ లీగ్ వెల్లడించింది. 2023-2024 సీజన్?లో స్పానిష్ లీగ్(లాలిగా) టైటిల్?ను రియల్ మాడ్రిస్ కైవసం చేసుకుంది. అలాగే 2023-24 సీజన్?లో ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీని కూడా దక్కించుకుంది. శాంటియాగో బెర్నాబ్యూ స్టేడియంలో రియల్ మాడ్రిడ్ మ్యాచ్ డే ఆదాయంలో భారీగా పెరుగుదల కనిపించింది. కాగా, ఆదాయంలో రియల్ మాడ్రిడ్ అగ్రస్థానంలో ఉండగా, మాంచెస్టర్ సిటీ 708 మిలియన్ యూరోల (88.06 మిలియన్ డాలర్లు) ఆదాయంతో రెండో స్థానంలో నిలిచింది. మాంచెస్టర్ సిటీ వరుసగా నాలుగోసారి ప్రీమియర్ లీగ్ టైటిల్, యూరోపియన్ సూపర్ కప్, క్లబ్ వరల్డ్ కప్?ను గెలుచుకుంది. పారిస్ సెయింట్ జర్మైన్, మాంచెస్టర్ యునైటెడ్, బేయర్న్ మ్యూనిచ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. లాస్ బ్లాంకోస్ మ్యాచ్ డే ఆదాయం 210 మిలియన్ యూరోలు (26.12 మిలియన్ డాలర్లు). బార్సిలోనా మ్యాచ్ డే ఆదాయంలో అనూహ్య తగ్గుదల కనిపించింది. ప్రీమియర్ లీగ్ జట్లు వార్షిక ఆదాయ జాబితాలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. బార్సిలోనా, ఆర్సెనల్, లివర్ పూల్, టోటెన్ హామ్ హాట్ స్పర్, చెల్సియా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. కాగా, కమర్షియల్ ఆదాయం క్లబ్?లకు అతిపెద్ద ఆదాయ వనరుగా ఉంది. అయితే అన్ని క్లబ్?లకు కలిపి బ్రాడ్ కాస్టింగ్ రెవెన్యూ 3.64 బిలియన్ యూరోలు. "టాప్- 10 మనీ లీగ్ క్లబ్?ల ఇన్?కమ్?పై వాణిజ్య ఆదాయం ఆధిపత్యం చెలాయించింది. అయితే కొన్ని జట్లకు బ్రాడ్ కాస్టింగ్ ఆదాయం కీలకంగా ఉంది. భవిష్యత్తులో పోటీ మరింత పెరుగుతుంది. మరిన్ని ప్రసార, మ్యాచ్ డే ఆదాయాలు వస్తాయి. ఇవి ఫుట్?బాల్? క్లబ్?లకు సంపాదన సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి." అని డెలాయిట్ స్పోర్ట్స్ బిజినెస్ గ్రూప్ ప్రధాన భాగస్వామి టిమ్ బ్రిడ్జ్ తెలిపారు.



## జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను : సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని చూస్తుంది. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న సామ్ ఇప్పుడు వరుసగా సినిమాలు కమిట్ అవుతుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది.ఈ చిత్రంలో నటుడు విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత నటి సమంత అనారోగ్య సమస్యలతో సినిమాల్లో సినిమాలకు దూరం అయ్యింది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది.ఇక బ్రేక్ తీసుకున్న తర్వాత సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. రకరకాల ఫోటోలు, వీడియోలతో పాటు మోటివేషనల్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు సామ్ తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే సమంత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు , మోటివేషనల్ కొటేషన్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. కాగా సమంత రీసెంట్‌గా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. మయోసైటిస్ కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో ప్రతిరోజు అతను తన దగ్గరకు వచ్చిన ఎంతో ధైర్యం చెప్పేవాడని, కొంత సమయం నాతో గడిపి జోక్స్ వేస్తూ తనను నవ్వించేవాడని, చిన్మయి కూడా తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను అని సామ్ చెప్పుకొచ్చింది.



## నాన్న పెట్టిన నిబంధనల మేరకే సినిమాలు చేస్తున్నా : అదితి శంకర్



తన తండ్రి ఎస్. శంకర్ పేరు, ఇమేజ్‌ను ఉపయోగించుకుని సినిమా అవకాశాలు అడగడం లేదని హీరోయిన్ అదితి శంకర్ స్పష్టం చేశారు. డాక్టర్ కోర్సు పూర్తి చేసిన అదితి.. సినిమాలపై ఉన్న ఆసక్తితో హీరోయిన్‌గా అరంగేట్రం చేశారు. కార్తీ హీరోగా వచ్చిన 'విరుమన్' సినిమాలో తొలిసారి నటించారు. ఆ తర్వాత 'మావీరన్', 'నేసిప్పాయ' సినిమాల్లో నటించగా ప్రస్తుతం 'వన్స్‌మోర్' అనే చిత్రంలో నటిస్తున్నారు. సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన 'నేసిప్పాయ' చిత్రం పాజిటివ్ టాక్‌తో మంచి సక్సెస్‌ను అందుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగులో 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో విడుదలకాబోతోంది. ఈ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సంచలన కామెంట్స్ చేశారు. "శంకర్ కుమార్తె కావడం గర్వంగానే ఉంది. కానీ, ఆయన పేరు చెప్పి సినిమా అవకాశాలు కోరడం ఇష్టంలేదు. అవకాశం వచ్చిన ప్రతి అడిషన్‌కు వెళ్తున్నాను. సినిమాల్లో సక్సెస్, ఫెయిల్యూర్ మన చేతుల్లో లేదు. వైద్య కోర్సు పూర్తి చేసిన వెంటనే సినిమాల్లోకి వెళతానని డాడీకి చెప్పాను. ఆయన సుధీర్ఘంగా ఆలోచన చేసి నిర్ణీత గడువులోగా సక్సెస్ కాకపోతే తిరిగి వైద్య వృత్తికి అంకితం కావాలని కండిషన్ పెట్టారు. ఆ నిబంధనకు అంగీకరించి ఇపుడు సినిమాల్లో నటిస్తున్నాను. డబ్బుకోసం సినిమాల్లో యాక్ట్ చేయడం లేదు. హిస్టరీ, పురాణకథల్లో నటించాలన్న కోరికవుంది. తెలుగులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌లో హీరోగా చేస్తున్న చిత్రంలో నటిస్తున్నాను. తమిళంలో రజనీకాంత్, నిత్యా మేనన్, సాయి పల్లవి అంటే ఇష్టం. నా తండ్రి దర్శకత్వంలో నటించాలన్న కోరిక ఉంది. ఆయన పిలుపు కోసం ఎదురు చూస్తున్నాను" అని అదితి శంకర్ చెప్పుకొచ్చారు. తాజాగా టాలీవుడ్‌లో జరిగిన 'ప్రేమిస్తావా' ట్రైలర్ లాంచ్ వేడుకలో మాట్లాడుతూ.. 'ప్రేమిస్తావా' సినిమాను తెలుగు రాష్ట్రాల్లో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది నా ఫస్ట్ లవ్ స్టోరీ.. ఇందులో లవ్ ఉంది.. యాక్షన్ ఉంది.. రొమాన్స్ ఉంది. డైరెక్టర్ విష్ణు వర్ధన్ స్టైలిష్ మేకింగ్ ఉంది. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడండి. మా నాన్నగారిపై చూపిస్తున్న ప్రేమను నాపై కూడా చూపించాలని కోరుకుంటున్నానని తెలిపింది.

## సాయిపల్లవి పారితోషకం పెంచిందా..?



దక్షిణాదిలో సాయిపల్లవికి అగ్ర హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంది. అభిమానగణం కూడా ఎక్కువే. గత ఏడాది 'అమరన్' సినిమాలో సాయిపల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రం మూడొందల కోట్లకుపైగా వసూళ్లను సాధించి ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తన పారితోషికాన్ని భారీగా పెంచిందని తమిళ మీడియాలో వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'తండేల్'తో పాటు బాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. 'అమరన్' చిత్రానికి మూడుకోట్ల పారితోషికం అందుకున్న ఆమె..'తండేల్'కు ఐదు కోట్లు స్వీకరించిందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తల్లో నిజానిజాలు ఎలా ఉన్నా సాయిపల్లవి గురించి బాగా తెలిసిన వారు మాత్రం ఆమెకు రెమ్యునరేషన్ పట్టింపులు అస్సలు ఉండవని చెబుతారు. సినిమాల విషయంలో మంచి కథలు, పాత్రలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పారితోషికం విషయంలో డిమాండ్ చేసిన సందర్భాలు లేవన్నది ఇండస్ట్రీ మాట. 'పడి పడి లేచె మనసు' సినిమా ఫెయిల్యూర్ కావడంతో ఆమె తన పారితోషికాన్ని కూడా వదులుకుందని అంటారు. సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

## వచ్చే నెల నుంచి ఎన్టీఆర్ యాక్షన్ షురూ...?

ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్స్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్తుందని తెలిసింది. ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. త్వరలో టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఇదిలా వుండగా ఎన్టీఆర్- హృతిక్‌రోషన్ నటిస్తున్న మల్టీస్టారర్ 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకురానుంది.



## ఆకట్టుకుంటున్న పరదా ఫస్ట్ లుక్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా'. మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాంద్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థ్రియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హెూంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written